
# మా కొద్దు మీ కతలు

ఎమ్. ఉమామహేశ్వరరావు



మిట్ట మధ్యాహ్నంవేళ. ఎండ ఫెళ్ళుమంటూ ఊదరగొడుతున్న సమయం. గుడిసెల గుండెలన్నీ గుబులు గంజినీళ్ళు తాగి, పనీపాటూ లేక, నులక మంచాలమీద నిద్దర్రాక బద్ధకంగా దొర్లుతున్న ఆ తరుణంలో...

ఆ గుడిసెల మధ్య ఉన్న కసింత జాగాలోంచి గుడెసెనూ గుడిసెనూ కలిపేస్తున్న చూరుకింద పరుగులు పెడుతూ, గొంతు చించుకుని అరుస్తున్నాడు పదేళ్ళ గుంటడు...

వాడి వంటిమీద చొక్కాలేదు. అలాగని పేంటు ఉందని అనుకునేరు, అదీ లేదు. వాడి నెత్తిమీద జుత్తయితే ఉంది గాని, దానికింత నూనె రాసినట్లు దాఖలా లేమీ లేవు.

ఒంటిమీద గుడ్డల్లేకపోవడం, నెత్తిమీద జుత్తుకు నూనెచుక్క లేదని అనుకోవడం-ఇదంత గుడిసెల్లో గులాము బ్రతుకు లీడుస్తున్న గరీబోళ్ళకు సర్వసాధారణమే...

ఆ గుంటడు గొంతు చిగించుకుని అరుస్తున్న దేవిటో విందా మనిపించి బయటకొచ్చిన వాళ్ళకంటే, లేవాలని ఉన్నా లేవలేక, అందుకు ఒంట్లో శక్తి లేక ఆ మంచాలమీద వెల్లకిలా పడుకునే చెవుల్ని రిక్కించిన కూలి గుండెల్లో ఆ గుంటడి కేక దూసుకుపోయింది జెట్ విమానంలా. అంతరిక్షంలోకి అపోలో లా.

"ఆ ల్లొత్తన్నారు... ఒకళు గాదు ఇద్దరు గాదు, వందల మంది వత్తన్నారు. జెండా లట్టుకు వత్తన్నారు. కేకలేసుకుని వత్తన్నారు..."

ఇదీ ఆ గుంటడి అరుపుల్లోని సారాంశం.

ఇంతకీ వా ళ్ళెవరో, ఆ గుడిసెల దగ్గరకి ఎందుకు వస్తున్నారో, అలా కేకలు వేస్తున్న ఆ గుంటడికి తెలును. ఆ గుడిసెల్లోని తతిమా జనాలకూ తెలును.

ఇక తెలీనిదల్లా... ...

** ** **

భారతదేశం దేనికి ప్రసిద్ధి?

భగవద్భక్తికీ, బుద్ధి ఉన్నా దాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడం తెలీని బుధ జనాలకీ ప్రసిద్ధి.

నోట్లతో ఓట్లు కొనుక్కుని, ఈ దేశాన్ని శాశ్వతంగా, సంవత్సరాల తరబడి దోచుకు తింటున్న బడా నేతలకూ, వారి అనుయాయులకూ ప్రసిద్ధి.

బడుగు జీవుల స్వేద జలంతో, లక్షలూ, కోట్లూ గడించి, చివరికి ఆ బడుగు వాళ్ళ బ్రతుకుల్లో నిప్పులు పోసే మహా మహా గొప్పవాళ్ళకు ప్రసిద్ధి.

పై నుంచి రావలసిన డబ్బు రాని కారణంగా, ఈ కంపెనీని కొన్నాళ్ళపాటు మూసేస్తున్నందుకు విచారిస్తున్నాను."

తన ఎదురుగా చేతులు కట్టుకుని, భక్తిగా, వినయంగా నిల్చున్న వాళ్ళందర్నీ ఉద్దేశించి పలికాడు సేట్ అగర్వాల్.

వాళ్ళు తక్కువ మందేమీ గాదు. అంత కలిపి అయినొందల పైచిలుకే...

ఎన్నో సంవత్సరాల నుంచి వాళ్ళ శరీరంలోని, రక్త, మాంసాదులు ఆ కంపెనీ కోసం ధారబోసిన కష్టజీవులు వాళ్ళు. వాళ్ళ గుండెల్లో ఏర్పడిన నిశ్శబ్దానికి, వాళ్ళ ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు పైకుజీ కే స్వేదానికీ నోరే ఉంటే...?

నర్సిమ్ములు చివాల్న తలెత్తేడు. అగర్వాల్ ఉలిక్కిపడి నర్సిమ్ములు కేసి చూసేడు. నల్లగా, బలంగా, ఇన్నేళ్ళూ ఆ ఇనుపముక్కల కంపెనీలో కాల్చిన ఇనుపకడ్డీలను గోనెపట్టాలు చుట్టి మోస్తూ, రాటుదేలిన వర్కరుగా పేరొందిన నర్సిమ్ముల్ని చూస్తే చాలామందికి భయం.

"ఇ దన్నేయం దొరగారూ? ఇన్నాల్లబట్టి ఈ కంపెనీలో సెమటను సిందించి, రకతాన్ని దారపోసి పని చేసినందులకు మాకు మీరు యిత్తన్న బగుమానం యిదా? తవురికి ఆ పైనుంచి రావలసిన సొమ్ములు రాకపోతే... ఆ నట్టం మా నేబరు బతుకుల్లో కలిపేసుకుంటారా "

ఆవేశంతో రెచ్చిపోసాగేడు నర్సిమ్ములు. అతని ఆవేశం ఆధారంగానే తతిమా జనాలు కూడా ఆవేశపడిపోసాగ ు.

అక్కడ గుడిసెలే ఉన్నాయి గాని, కొండల్లేవు. ఒకవేళ గుడిసెల బదులు కొండలే ఉంటే, వాళ్ళు ఆవేశంతో అరిచిన అరుపులకు ఆ కొండలన్నీ గుండె లవిసేలా ప్రతిధ్వనించి ఉండేవి.

అగర్వాల్ ఏమీ మాట్లాడలేదు.

"ఇ దన్నేయం దొరగోరూ! జీతం డబ్బులు పెంచమని అడగలేదు, యిల్లు కట్టించమనీ, నీల్లిప్పించమనీ, మందు లిప్పించమనీ ఏనాడూ తవుర్ని కోరలేదు. ఒక్కటే కోరిక మా అందరిదీ. రోజూ పనిప్పించండి. పనికి దగ్గ కూలిప్పించండి. అంతేగాని యిలాగ మా కడుపులు కొట్టొద్దు మారాజా "

రెండు చేతులూ దగ్గరగా చేర్చి నమస్కారం పెట్టేడు నర్సిమ్ములు.

అగర్వాల్ చివరకు నోరు కదిపేరు.

"మీ కష్టాలు మీ కున్నాయి. మా బా గలు మావి. మీ అందరికోసం నా బ్రతుకులో ‚ షం' కొని తెచ్చుకోలేను. ఫేక్టరీకి తాళం పడకల ్దు. నే నేం చేయలేను. మీ రంతా ఎవరి తోవ వాళ్ళు చూసుకొనవచ్చును."

చెప్పవలసింది నిష్కర్షగా చెప్పేసి కారు దగ్గరకు వెళ్ళిపోయేడు అగర్వాల్. గుడ్లప్పగించుకుని చూడటం తప్ప ఏం చేయగల రా శ్రమజీవులు?

** ** **

"కాబట్టి, కార్మిక సోదరులారా నేను చెప్తున్న దంతా మీకు పూర్తిగా బోధపడిందని భావిస్తున్నాను. రేపు జరగబోయే ఎన్నికల్లో ఈ వార్డుకు మా గుర్తుకే మీరు అందరూ 'ముద్దర' గుద్ది మన అభ్యర్థినే గెలిపిస్తే, గెలిచిన ఓ వారం రోజుల్లోపల అగర్వాల్‌తో సెప్పి, మాట్లాడి, ఒప్పించి ఈ కంపెనీని తెరిపించి, మీ అందరూ నుబ్బరంగా పనుల్లోకి ఎల్లేటట్లు చేస్తామనీ మీ అందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను." అంటూ అక్కడ మూగిన జనాల కేసి ఓసారి చూసేడు రామలింగయ్య.

అంత పిల్లలు, స్త్రీలు, వృద్ధులు. రోజల్లా ఎండలో పని చేసినా కన్నపిల్లలకీ, కట్టుకున్న పెళ్ళానికీ ఇన్ని గంజినీళ్ళు పోసే దిక్కుతోచని లేబర్లూ ఉన్నారక్కడ. వాళ్ళంతా రామలింగయ్య కేసే చూస్తున్నారు తప్ప, ఏమీ మాట్లాడలేదు.

"అన లీల్లు మనందరి బాగుకోసవేఁ మీటిం గెట్టి, యిదంత సెబుతున్నారంటావా?" ఎవరో పక్క అసామీతో నెమ్మదిగా గొణిగారు.

"ష్!... ఊరుకోరా ఎదవా? అల్లుగాని యింటే మూతి పల్లూడగొట్టి నేలమీద రాల్సిగల్రు. ఎదవనాయల! అల్లు ఎవులను కుంతన్నావురా? ఈ దేశానికి సెక్రవరుతులు ఆల్లేరా? ఆ ల్లు తినగా మిగిలిన ఎంగిలి మెతుకులు కతికే ఓల్లం మనందరం. అల్లు ఈగని ఏనుగంత రు. ఏనుగుని ఈగంత రు. మనవూ కూడ అదే రైటన్జెప్పి తలూపియ్యాల. నేకపోతే ఎవర్జన్నీ ఎట్టేసి ఎవుక లూడదీసీమని పోలీసోల్లకి ఆర్డరేసేత్త రు. ఇంకేం? ఆ పోలీసోల్లకి జనాలమీద పడిపోడమన్నా... లాటీ కర్రల్తో దుమ్ములు యిరగకొట్టేడ మన్నా, ఆడోల్లమీద అత్యాసారాలు సేసీడవఁన్నా మా సెడ్డ నరదా.

మరంచేత నోర్మూసుకుని ఊరుకో? సెప్పి, సెప్పి, ఆల్లే ఎల్లిపోత రు వచ్చిందారినే." వయస్సు పండి, గుండె మండిన ఓ మనిషి గనురుకున్నా డెవరి మీదనో.

మరో మూలనుంచి కుర్రసన్నా సొకడు లేచి నిలబడ్డాడు. వా డొంటిమీద కూడా చొక్కాలేదు. డ్రాయరు మాత్రం ఉంది. వాడి మెడలో ఆంజనేయుడి బొమ్మ ఉన్న రాగిబిళ్ళ ఉంది.

కూర్చున్న జనాలంత వాడికేసి చూసేరు.

"మీ రెన్ని సెప్పినా, మా పేదోళ్ళ పారిటీకే మేం ఓటు ముద్దర్లు ఎత్తం. ఆకలికి మాడే గుండికాయే మా గురుతు. జై కూలన్నకీ! జై" అంటూ బిగ్గరగా అరిచేడు ఆ కుర్రసన్నాసి.

గుండె ల్నెవరో సన్నటి కత్తితో పరాపరా చీల్చేసి నట్లయింది రామలింగయ్యకు. అయినా తమాయించుకున్నాడు. ఇప్పుడు వాడిని ఏవనడానికీ సమయం కాదు. ఏదన్నా అంటే ఈ కూలి గాడిదలన్నీ తిరగబడత యి. అందుకే ఏమీ మాట్లాడలేదు రామలింగయ్య. కోపాన్ని దిగమింగుకుంటూ మిర్రు మిర్రుగా చూసే డా కుర్రాడివేపు.

"గుడిసెల్లోని జనాలకోసం అంత దూరం నుంచి శ్రమపడి వచ్చిన మీ అందరికీ దండాలు. రేపు ఎలచ్చన్లు ఒత్తన్నాయ గనకే తవురంత లగెత్తుకుని, బోల్డు కరును పెట్టుకుని మా అందరికాడకీ వొచ్చినందుకు మా అందరి తరపున నమస్కారం.

"బాబూ నా దో చిన్న ప్రెశ్నండి... పెద్ద ప్రెశ్నెంకాదండి. సిన్నదేనండి. ఎన్నో నమచ్చరాల నుంచీ మా కడుపుల కింత తిండి పెడుతున్న ఈ టీలు ముక్కల కంపెనీ మూసేసి ఆరు నెలలు అయింది గాదా? యజమాని అగరవాలుగోర్ని బతిమాలేం. కాల్లమీద పడి దండాలు కూడ ఎట్టినాం. ఉహుఁ! కరగనేదు. ఇనుపముక్కయినా మా ఏడుపులికి కరిగుండేదేమో గాని ఆడి గుండికాయ కరగలేదు. మా గుడిసెల్లోని ఆకలికి మాడి చావమని మమ్మల్ని తిట్టేసి ఎల్లిపోయినా డా తను. మా సంగతీ, మా కంపెనీ మూతబడిన సంగతీ మీకు తెల్సు? కానీ తవురెప్పుడూ ఆ జోలికి పోలేదు. మా బాగోగులు కోసం అసలే రాలేదు. కాని యిప్పుడు వచ్చేరు. మా గొంతు లెండిపోయి, గుండెల్లోని రగతం యింకిపోయినాక వచ్చేరంత ప్చ్! ప్చ్!..."

ఈ మాటలన్నీ చెప్పి కూచున్న ఓ నలభై, ఏభై మధ్య వయసున్న ఆసామీకేసి సాలోచనగా చూసేడు రామలింగయ్య. ఏదో చెప్పా లనిపించింది. ఓ రెండు నిముషాలు ఆలోచించి, గొంతు సవరించుకున్నాడు.

"మీరు పడుతున్న బాధలు చూసి నా గుండెలు కరిగి నీరయి పారతన్నాయి. ఎలాగైనా సరే, అగర్వాల్ గాడితో చెప్పి కంపెనీ తాళం తీయిస్తాను. మీ అందరికీ మల్ల మామూలుగా పనిప్పిస్తాను. మీ కోసం, అవుసరం పడితే రేపొద్దున పార్లమెంటులో బల్లగుద్ది మరీ మాట్లాడేస్తాను. ఆఁ!! అందుచేత" అంటూ ఆగి చుట్టూ ఉన్న జనంకేసి చూసేడు.

అంత ఆశ్చర్యంగా అయోమయంగా చూస్తున్నారు.

"మరంచేత రేపు జరుగుతున్న ఎన్నికల్లో మనందరి ఓట్లన్నీ మన గుర్తుకే పడెయ్యడం ఒకటీ, మీ బ్రతుకుల్లో బంగారం పండించుకోవడం మరోటీనః?" ఆగేడు రామలింగయ్య.

ఈసారి కూడా వాళ్ళేమీ మాట్లాడలేదు. అనుమానం రగిలింది. అసలు వాళ్ళంతా తన మాటలు వింటున్నారా లేదాన్న ప్రశ్న దాంతో పాటు సంకోచమూ కలిగింది.

"ఒరే!! మీరంతా మళ్ళీ, మీ మీ పనుల్లోకి వెళతరనీ, ఆ అగర్వాల్‌చేత మీ కంపెనీని తెరిపిస్తాననీ ప్రమాణంగా చెబుతున్నాను."

ఆవేశంగా పలికేడు రామలింగయ్య. అ వెంటనే లేచేడు. అతని వెనకాతలే అంతవరకూ అతనితోపాటే ఉన్న మందీ, మార్బల మంతా లేచేరు.

కదిలి వెళ్తున్న రామలింగయ్య దగ్గరకు వచ్చేడు నర్సిమ్ములు - ఈసారి వినయంగా. ఏవిటి అన్నట్లు చూసేడు రామలింగయ్య.

"అగరవాలుగోర్ని ఈ మద్దిన ఎప్పుడు నూసేరండీ మీరు?"

అమాయకంగా ప్రశ్నించేడు నర్సిమ్ములు.

"అమ్మ నా కొడక!!" మనస్సులో చిన్నగా గొణుక్కుని,

"ఎప్పుడేనా? మొ న్నీ మధ్యనే చూసేను. పిల్చి, మీ సంగతి మాట్లాడేను కూడాను. ఈ వ్యవహారం బేగ తేలుస్తానని, అర్జంటుగా కంపెనీ తెరుస్తానని చేతిలోసెయ్యేసి మరీ చెప్పేడు నాతో అంచేత మీ రేం గాబరా పడకండి. రేపు ఎలచ్చన్లో మన పార్టీ గుర్తుకు ముద్దరేసి మనోణ్ణి గెలిపించండి వారం రోజుల్లో మీ అందరూ మల్ల మామూలుగా పన్లు సేసుకుంటారు." అంటూ గబగబా కదలబోతున్న రామలింగయ్యను ఒక్క కేకతో ఆపేసేడు నర్సిమ్ములు ఈసారి.

"మేం పేదోల్లమని జెప్పి, యింకెప్పుడూ మా బతుకుల్తో ఆడుకోకండి బాబూ, అబద్దాలు సెప్పి, మమ్మల్ని నమ్మించి మా గొంతులు కోసీయకండి. ఇన్నాల్లూ, ఇన్నేల్లూ మీరూ, మీ పార్టీ వోల్లు చెప్పిన మాయ మాటలూ అబద్దాల కదలూ యినీ, యినీ మా బతుకుల్లో యిసిగిపోయినాం బాబూ -మా కొద్దు మీ కతలు?" ఆగేడు నర్సిమ్ములు.

నిశ్చేష్టుడై వింటున్నాడు రామలింగయ్య.

"మీ రెన్ని లచ్చలు, కోట్లు యిచ్చినా ఆగరవాల్‌గోరు ఈ కంపెనీ తెరవరని మాకు తెలును."

'అదేం?" అన్నట్లు చూసేడు రామలింగయ్య.

"ఎందుకంటే యిప్పు డా అగరువాలుగోరు బ్రతికి ఈ బూమ్మీద లేరు గనక. ఆయనగోరు సచ్చిపోయి ఆర్నెల్లు అయింది గనక! అన్నిటి కంట నిజం యిప్పు డా కంపెనీలో మిసన్లేవీ నేవు. అన్నీ ఆయనగోరి పిల్లలు మా కల్లముందే అమ్మీసుకుని ఎల్లిపోయేరు."

ఇంకా ఏదేదో చెప్తున్న నర్సిమ్ములు మాటలు వినిపించుకోలేదు రామలింగయ్య.

"అమ్మ? కూలి నాకొడకల్లారా?! తెలివిమీరిపోయి, నాకే ఎదురు తిరిగేరా?" ★

## తెలుసుకుంటే తప్పులేదు

★ విద్యుత్ బల్బు వెలిగితే ఇరవై శాతమే వెలుతురు వచ్చి ఎనభై శాతం ఉష్ణం వెలువడుతున్నది. ఇలా వెలుతురు బదులు ఉష్ణమే వెలువడడంతో చాలా విద్యుచ్ఛక్తి వృథా అవుతున్నది. ఈ వెలుతురు శాత న్ని పెంచడానికి శాస్త్రజ్ఞు లెన్నో ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

** ** **

★ అతివేగంగా నవలలు రాసేవాడు ఫ్రెంచి డిటెక్టివ్ నవలా రచయిత జార్జి సిమినన్. ఆయన తన 158వ నవల రాస్తున్నప్పుడు ప్రసిద్ధ సస్పెన్స్ చిత్రాల దర్శకుడు ఆల్‌ఫ్రెడ్ హెచ్‌కాక్ సిమినన్‌కి ట్రంక్‌కాల్ చేశాడు. ఆ సమయంలో దగ్గర్లో ఉన్న సిమినన్ భార్య ఫోన్ అందుకుని "ఆయన చాలా బిజీగా ,నవల రాసుకుంటున్నారు. ఇప్పుడు మాట్లాడ్డం కుదరదు" అని హెచ్‌కాక్‌కి చెప్పింది. "ఫరవాలేదు లెండి ఆయన నవల పూర్తి చేసేంతవరకూ నేను లైన్‌లోనే ఉంటాను. పూర్తి కాగానే మాట్లాడమనండి" అన్నాడు ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్.

జయసౌజన్యామూర్తి శ్రీ